## నర్సంపేట బస్టాండ్‌లో ఆర్టీసీ

# డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ఘటనా స్థలాన్ని పరిశీలించిన వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్

ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడి 3లో





ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి వరంగల్ జిల్లా

శుక్రవారం, ఏప్రిల్ 24 - 2026

## ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేందుకు..

# కృషి చేయాలి...!

-కలెక్టర్ సత్యశారద

- అశోక్‌నగర్‌లో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి కలెక్టర్ హాజరు

- ఫిర్యాదు పెట్టె ఏర్పాటు చేసినట్లు వెల్లడి 2లో





## కోర్టుల్లో మౌలిక వసతుల కోసం..

# పాటు పడతా...





- వరంగల్ ఎంపీ కడియం కావ్య

-ఎంపీని కలిసిన బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం 2లో

## అర్హులైన జర్నలిస్టులందరికీ ..

# అక్రిడిటేషన్ కార్డులు

- కమిటీ సభ్యులు పారదర్శకంగా వ్యవహరించాలి

- కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ 3లో

- వరంగల్ కలెక్టర్ సత్యశారద



## ప్రభుత్వ పాఠశాలల్లో..

# హాజరు శాతం పెంచేందుకు కృషి చేయాలి





**కలెక్టర్ డాక్టర్ సత్య శారద అశోక్ నగర్‌లో జరిగిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి కలెక్టర్ హాజరు**



**వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెల్ఫేర్ విభాగంలో గురువా అశోక్ నగర్ లోశ్రీ జరుగుతున్న తల్లిదండ్రుల –ఉపాధ్యాయ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ సత్య శారద పాల్గొన్నారు. సంక్షేమ వారోత్సవాలలో భాగంగా గురువారం ఖానాపూర్ మండల అశోక్ నగర్ పిల్లల తల్లిదారులు ఉపాధ్యాలు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పిల్లలకు నాణ్యమైన చదువుతోపాటు పౌష్టిక ఆహారాన్ని అందించే దిశగా కంప్లైంట్ బాక్సు ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా పిల్లల సమస్యలు పరిష్కరించే దిశగా కమిటీలను కూడా ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల లో హాజరు శాతాన్ని పెంచేందుకు కృషి చేయడం జరిగిందని, అలాగే వచ్చే విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి పాఠశాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసి వారు ప్రతి వారం పాఠశాలను సందర్శించి విద్యాపరమైన విషయాలను, భోజన సదుపాయాలను, మౌలికపరమైన అంశాలను క్రోడీకరించి, వాటిపై చర్చించి ఆ సమస్యలకు పరిష్కార మార్గాలను ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు పెద్దలను గౌరవించాలని, మొబైల్స్ కు బానిసగా కాకూడదని, చిన్న చిన్న విషయాలకు కృంగిపోకూడదు అని ప్రతి పాఠశాలలో స్ఫూర్తి ప్రోగ్రాం ద్వారా మోటివేషన్ క్లాసులు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.


తల్లిదండ్రులు విద్యార్థులకు ఆస్తిపాస్తుల కంటే జ్ఞానాన్ని అందించాలని తద్వారా వారు వ్యక్తిగతంగా రాణించడమే కాకుండా కుటుంబానికి, దేశానికి ఉపయోగపడతారని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో తెలుగు పద్యాలు చదివించి వాటి భావాలను తెలపాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం పలు సాంస్కృతిక కార్యక్రమాల్ని నిర్వహించారు. ప్రతి క్లాసులో అత్యంత ప్రతిభావంతులైన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మానం చేశారు. ఈ సమావేశంలో డి బి సి డబ్ల్యూ వో పుష్పలత , అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుక , పాఠశాల ప్రిన్సిపాల్ సురేందర్, డైరెక్టర్ దామోదర్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ అనూష, సాయిలు మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేత సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కోర్టుల్లో మౌలిక వసతుల కోసం పాటుపడతా..



### వరంగల్ ఎంపీ కడియం కావ్య ఎంపీని కలిసిన బార్ అసోసియేషన్ కార్యవర్గం

**వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) :** కోర్టుల్లో మౌలిక వసతుల కోసం పాటుపడతానని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. ఆమెను నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యలు, కోర్టు సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు న్యాయసేవలను మరింత మెరుగుపరచాల్సిన అంశాలపై ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని ఆమె భరోసా ఇచ్చారు. న్యాయవాదుల సంక్షేమం, కోర్టుల మౌలిక వసతుల పెంపు కోసం తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చకిలం ఉపేందర్‌తో పాటు సభ్యులను ఎంపీ అభినందించారు. వారు న్యాయవాదుల హక్కుల పరిరక్షణలో, ప్రజలకు మెరుగైన న్యాయసేవలు అందించడంలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్లు లలిత కుమారి, సాంబశివరాజు తదితర కీలక సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



### హిందూ సమ్మేళనానికి బందోబస్తు కోరిన ప్రతినిధులు



**వరంగల్ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) :** నగరంలోని మిల్స్ కాలనీ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్‌ను శివన గర్--పెరుకవాడ హిందూ ధర్మ సమ్మేళన సమితి ప్రతినిధులు మంచాల కృష్ణమూర్తి, చింతం యాదగిరి కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 25వ తేదీ శనివారం సాయంత్రం 6 గంటలకు 34వ డివిజన్ శివనగర్ రామాలయంలో భారీ స్థాయిలో హిందూ సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని సీఐ ను వారు విజ్ఞప్తి చేశారు. సీఐను కలిసిన వారిలో గంజి రవీందర్, మేంగని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

**కమిటీ సభ్యులు పారదర్శకంగా వ్యవహరించాలి**
**అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**
**వరంగల్ కలెక్టర్ సత్య శారద**

**వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) :**వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన పాత్రికేయులశీదరికీ అక్రిడిటేషన్ లు అందజేస్తామని వరంగల్ జిల్లా కలెక్టర్, అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్ డాక్టర్ సత్యశారద తెలిపారు. వరంగల్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ ఛాంబర్లో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షత వ వహించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ కోసం చేసుకున్న వారి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా పంపిణీ చేసేందుకు అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ప్రయత్నించాలని ఆమె సూచించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలకపాత్ర పోషిస్తుందని, నిజమైన సమాచారాన్ని ప్రజలకు అందిస్తున్న పాత్రికేయులకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2026-2028 సంవత్సరానికి నూతన కార్డులు జారీచేసే కార్యక్రమాన్నీ ప్రారంభిస్తామన్నారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయడానికి ప్రతిపాదించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు.

అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియని ఆమె పేర్కొన్నారు.ఎవరు కూడా ఆందోళనకు గురి కాకుండా జర్నలిస్టులు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని జర్నలిస్టులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డి పి ఆర్ ఓ ప్రేమలత, వరంగల్ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు శ్రీరాశీ రాశీచందర్,



మెండు రవీందర్, దొంతు నవీన్, బో డిగ శ్రీనివాస్, మట్టా దుర్గాప్రసాద్, కోదాటి గోపాలకృష్ణ, పల్లెల సోమేశ్వర్, హుస్సేన్ పాషా బొల్లపల్లి రాజు పాల్గొన్నారు.

# నర్సంపేట బస్టాండ్‌లో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్**

**ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడి**

**వరంగల్ ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) :** నర్సంపేట ఆర్టీసీ బస్టాండ్‌లో స్థానిక డిపోకు చెందిన డ్రైవర్ కోల శంకర్ గౌడ్ గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వెంటనే వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ దుర్ఘటనకు దారితీసిన తీరుతెన్నులను సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసు వివరాలు, పరిస్థితులు, తదుపరి చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.



పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు, నర్సంపేట ఏసీపీలు జితేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ ముస్కు శ్రీనివాస్, సీఐలు శ్రీనివాస్, సాయి రమణ, దుగ్గొండి ఎస్ఐ రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథుడి పట్టుదల సమాజానికి ఆదర్శం

**కలెక్టర్ సత్యశారద**

**భగీరథ జయంతి సందర్భంగా నివాళులర్పించిన కలెక్టర్**

**వరంగల్ ప్రతినిధి ఏప్రిల్ 23(విజన్ ఆంధ్ర) :** కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగీరథుడు జయంతి కార్యక్రమంలో _ కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా భగీరథుని చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులు ఘటించారు. భగీరథుడు చేసిన త్యాగం, పట్టుదల సమాజానికి ఆదర్శమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కుల సంఘాల పెద్దలు




పాల్గొని వారి త్యాగాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, జిల్లా అధికారులు కుల సంఘాల నాయకులు అభిమానులు పాల్గొని భగీరథుని సేవలను స్మరించుకున్నారు.



# ప్రభుత్వ బడుల బలోపేతమే సమాజ బాధ్యత

**-పేరెంట్స్ డేలో కార్యక్రమంలో గ్రామస్థుల్లో చైతన్యం**
**-ప్రభుత్వ విద్యపై నమ్మకం పెంచాలి**
**-గ్రామ సర్పంచ్ చీటూరి రాజు**

**వర్ధన్నపేట ఏప్రిల్23(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం అంబేద్కర్ నగర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన పేరెంట్స్ డే కార్యక్రమం విద్యపై అవగాహన కల్పించే



వేదికగా మారింది. గ్రామ సర్పంచ్ చీటూరి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులతో,మమేకమయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పౌష్టికాహారంతో కూడిన బ్రేక్‌ఫాస్ట్, మధ్యాహ్న భోజన పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నారని తెలిపారు.గతంలో ఉపాధ్యాయుల కొరత కారణంగా ప్రభుత్వ పాఠశాలలు బలహీనపడ్డాయని, ప్రస్తుతం నిష్ణాతులైన ఉపాధ్యాయుల నియామకాల ద్వారా విద్యా ప్రమాణాలు,మెరుగుపడుతున్నాయని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కే. ఆర్. నాగరాజు సైతం విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నారని వివరించారు.ఇంతటి సౌకర్యాలు కల్పిస్తున్నప్పటికీ తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపడం ఆందోళనకరమని, 2026 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులు, తల్లిదండ్రులు కలిసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రుల పాత్ర కీలకమని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.ఇప్పటికైనా విద్యార్థుల తల్లిదండ్రులు స్పందించి వేలు, లక్షలు, లక్షలు, వెచ్చించి ప్రయివేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపడం మానుకుని ప్రభుత్వ పాఠశాల నిష్ణాతులైన ఉపాధ్యాయుల విద్యని పొంది మీ పిల్లల భావి తరాలకి భాసటగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చీటూరి రాజుతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రభుత్వ విద్యకు గ్రామ స్థాయిలో మద్దతు పెరిగితేనే భవిష్యత్ తరాలు బలోపేతం అవుతాయని గ్రామ సర్పంచ్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

# 48 గంటల్లో బిహారి హత్య కేసు ఛేదించిన పోలీసులు..



**వరంగల్ ఏప్రిల్23(విజన్ ఆంధ్ర) :** గ్రేటర్ వరంగల్ అజాం జాహి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల సంచలనం సృష్టించిన బిహారి వ్యక్తి హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. కేవలం 48 గంటల్లోనే నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. గురువారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ బొల్లం రమేష్ వివరాలు వెల్లడిస్తూ ,బిహార్ రాష్ట్రానికి చెందిన తాన్వీర్ అలం (23) ఉపాధి కోసం మూడు నెలల క్రితం వరంగల్‌కు వచ్చి రామన్నపేటలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అప్పుల ఒత్తిడి కారణంగా డబ్బు కోసం తహతహలాడుతున్న నిందితుడు, ఏప్రిల్ 18న అండర్ బ్రిడ్జ్ సమీపంలోని వైన్ షాప్ వద్ద బీహార్ రాష్ట్రానికి చెందిన దూరిషా (60) అనే వ్యక్తితో పరిచయం ఏర్పరుచుకున్నాడు.పరిచయాన్ని స్నేహంగా మార్చుకున్న నిందితుడు, బాధితుడి వద్ద డబ్బు ఉందని గమనించి దోపిడీకి పథకం రచించాడు. అనంతరం ఇద్దరూ రంగశాయిపేటలోని బాధితుడి గదికి వెళ్లి మద్యం సేవించారు. మద్యం మత్తులో బాధితుడు నిద్రలోకి జారుకున్న సమయంలో అతని వద్ద ఉన్న నగదును దొంగిలించడానికి ప్రయత్నించగా, బాధితుడు మేల్కొని ప్రతిఘటించాడు. దీంతో ఇద్దరి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సమయంలో తనపై కేసు నమోదవుతుందనే భయంతో నిందితుడు అక్కడే ఉన్న కత్తితో దాడి చేసి బాధితుడిని గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం రూ.4,500 నగదును దోచుకుని, నేరానికి ఉపయోగించిన కత్తిని సమీపంలోని పొదల్లో పడేసి అక్కడి నుండి పరారయ్యాడు.

ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ మరియు సమాచారదారుల సహకారంతో నిందితుడిని శంబునిపేట జంక్షన్ వద్ద గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి నేర సమయంలో ధరించిన దుస్తులు మరియు హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు.

వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ ఆదేశాల మేరకు, మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ బి. రమేష్ ఆధ్వర్యంలో ఎస్ఐలు, జె.శ్రవణ్ కుమార్, ఎల్ నరేష్, హెడ్ కానిస్టేబుల్ ఏ నరేందర్ కానిస్టేబుల్ ఎండి వాజిద్ భాష ఎం ప్రవీణ్ రెడ్డి చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది సమన్వయంతో ఈ కేసును వేగంగా ఛేదించారు. ఈ కేసును తక్షణమే పరిష్కరించిన పోలీస్ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ముందస్తుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నాం





## వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య

**వరంగల్ ప్రతినిధి ఏప్రిల్23(విజన్ ఆంధ్ర) :** వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట నియోజక వర్గంలోని , వర్ధన్నపేట మండలంలోని చెన్నారాం,రామోజీ కుమ్మరిగూడెం,ల్యాబార్తి, బండౌతాపురం, రామవరం, గ్రామాలలో వడ్ల(ఐ కె పి) కొనుగోలు కేంద్రాల లో ప్రారంభించిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మార్కెట్ (డి పి ఎం)దాసు,,లివర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం ,ఐనవోలు టెంపుల్ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజ్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర ప్రభుత్వం ఇస్తుంది కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు అందుబాటులో ఉంటారు. కార్యక్రమంలో ఏ పి ఎం రమణాచారి, సి సి అనిత, మండల సమైక్య అధ్యక్షురాలు ప్రమిల దేవి,లిచెన్నారం సర్పంచ్ సింధం లలిత లక్ష్మీనారాయణ,ల్యాబర్తి ఉప సర్పంచ్ గంగా రాజు,ఎస్సీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముళ్ళ భాస్కర్,రామోజీ కుమ్మరిగూడెం సర్పంచ్ భూక్యా సుశీల శంకర్,రామవరం సర్పంచ్ మీనా, భూక్యా మల్లు నాయక్, ఉప సర్పంచ్ భూక్యా తిరుపతి, బర్ల సహదేవ్, బర్ల సతీష్, కర్ర ప్రశాంత్ రెడ్డి, గజ్జెల సోమ నర్సయ్య, ఎండీ జే లిల్,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యం

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి


**సంగెం ఏప్రిల్ 23 విజన్ ఆంధ్ర :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే రైతుల ధాన్యానికి మద్దతు ధర లభిస్తుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కాపులకానిపర్తి సొసైటీలో ఏర్పాట్లు చేసిన వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తోందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే కనీస మద్దతు ధర లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. రైతుల సంక్షేమమే



లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్ ఎమ్మార్వో రాజకుమార్, నీరజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చోల్లేటి మాధవరెడ్డి, స్థానిక సర్పంచ్ సదిరం చంద్రమౌళి, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జనగం రమేష్ రావుల శ్రీనివాస్ రెడ్డి, కందగట్ల నరహరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు ఎస్ఐల సస్పెన్షన్

**వరంగల్ ఏప్రిల్23(విజన్ ఆంధ్ర) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అవినీతి పాలవుతున్నారనే ఆరోపణలతో ఇద్దరు ఎస్సైలు సస్పెన్షన్ గురయ్యారు. తప్పు చేస్తే ఉపేక్షించేది లేదు అంటూ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ హెచ్చరిస్తూ ఉన్న మిగతా అధికారుల తీరు మాత్రం మారడం లేదు. అవినీతి ఆరోపణలతో నర్సంపేట పోలీస్ స్టేషన్ ఎస్. ఐ రవి కుమార్ తో పాటు, ఎల్కతుర్తిలో విధులు నిర్వహించి ప్రస్తుతం సి.ఏ.ఆర్ విభాగంలో అటాచ్డ్ లో ఉన్న ప్రవీణ్ కుమార్ పై వచ్చిన ఆరోపలతో సమగ్ర విచారణ జరిపి వచ్చిన ఆరోపణలు నిర్ధారణ కావడంతో ఇద్దరు ఎస్సైలను సస్పెన్షన్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ గత రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.ఏడాది క్రితం నర్సంపేట పోలీస్ స్టేషన్ సీఐ రమణమూర్తి, ఎస్సై రవికుమార్ లపై అవినీతి ఆరోపణలు అధికారులకు చేరినప్పటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదని అపవాది సైతం ఉంది. నేడు ఎస్సై రవికుమార్ అవినీతి ఆరోపణలతో



అధికార పార్టీ నాయకులకు కోమ్ముకాస్తూ ప్రతిపక్ష పార్టీల నాయకుల వద్ద నుండి భూమి తగాదాలను, చిన్న చిన్న పంచాయతీలలో కూడా చేతివాటం ప్రదర్శించేస్తూ వేలాది రూపాయలు తీసుకుంటున్నారని ఆరోపణలు అనేకంగా ఉన్నాయి. ఈ దశలో ఎస్సై సస్పెండ్ కావడం పోలీస్ స్టేషన్ చరిత్రలో మొదటిది పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నం..!

ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న శంకర్ గౌడ్
నర్సంపేట ఆర్టీసీ డిపోలో ఉద్రిక్తత
రాజుకున్న రాజకీయ సెగలు





**వరంగల్ ఏప్రిల్23(విజన్ ఆంధ్ర) :** తెలంగాణా వ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె కొనసాగుతోంది. తమ డిమాండ్లు పరిష్కరించాలని కార్మికులు డిపోల ఎదుట ధర్నాలు చేపట్టారు. ఈ క్రమంలో సమ్మెపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఒ ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం తీవ్ర కలకలం రేపింది. వరంగల్ జిల్లా నర్సంపేట ఆర్టీసీ డిపోలో డ్రైవర్గా పనిచేస్తున్న కోలా శంకర్ గౌడ్ నర్సంపేట బస్టాండ్ ఎదుట ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడు. రెండు రోజులుగా సమ్మెలో పాల్గొంటున్న శంకర్ గౌడ్.. తాజా పరిణామాల నేపథ్యంలో తీవ్ర నిర్ణయం తీసుకున్నాడు. ఈ ప్రమాదంలో శంకర్ గౌడ్కు దాదాపు 90శాతం గాయాలయ్యాయి. తమ డిమాండ్ల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని శంకర్ ఈ ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు తీవ్ర ఆందోళన చేపట్టారు. నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శంకర్ను హుటాహుటిన నర్సంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక నుంచి మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు .

ఆర్టీసీ సమ్మెలో పెరిగిన ఉద్రిక్తత

తెలంగాణ వ్యాప్తంగా ఆర్టీసీ సమ్మె రెండో రోజుకు చేరుకున్న తరుణంలో నర్సంపేట డిపోలో చోటుచేసుకున్న విషాద ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ శంకర్ గౌడ్ అనే డ్రైవర్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకోగా, 70 శాతం కాలిన గాయాలతో ప్రస్తుతం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. ఈ ఘటనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అటు కార్మిక సంఘాలు, ఇటు ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. సమ్మె డిమాండ్ల పరిష్కారంలో రవాణా శాఖ మంత్రి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆర్టీసీ జేఏసీ నేతలు ఈదురు వెంకన్న, ఎం. థామస్ రెడ్డి ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 3 ప్రధాన డిమాండ్లను పక్కనపెట్టి, పరిష్కరించని అంశాలను పరిష్కరించినట్లు చెప్పడం వల్లే మనస్తాపానికి గురైన శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేశారని పేర్కొన్నారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న కార్మికులపై పోలీసుల ద్వారా ఉక్కుపాదం మోపడం 'ప్రజాపాలన' అనిపించుకోదని వారు విమర్శించారు.

## రాజుకున్న రాజకీయ సెగలు

## బీఆర్ఎస్ నాయకుల పరామర్శలు


మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆస్పత్రిలో శంకర్ గౌడ్ ను పరామర్శించారు. గతంలో ఆర్టీసీ కార్మికుల బలిదానాలను విమర్శించిన కాంగ్రెస్, ఇప్పుడు అదే బాటలో నడవడం దుర్మార్గమని, కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడి పరామర్శ

బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆస్పత్రిలో శంకర్ గౌడ్ కు పరిస్థతి ని ఎంజీఎం ఆసుపత్రికి చేరుకొని స్వయంగా పరిశీలించారు. ఇది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ఉమ్మడి వైఫల్యమని ధ్వజమెత్తారు. 41 రోజుల నోటీసు ఇచ్చినా చర్చలు జరపకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని, రిటైర్మెంట్ బెనిఫిట్స్,పీఆర్సీ బకాయిలు చెల్లించకుండా కార్మికులను రోడ్డున పడేశారని విమర్శించారు.

## నేటి నుంచి సమ్మె ఉధృతం..

శంకర్ గౌడ్ ఘటనతో అప్రమత్తమైన జేఏసీ, తదుపరి కార్యాచరణను ప్రకటించింది. ఏప్రిల్ 24న అన్ని డిపోల ఎదుట మౌన ప్రదర్శనలు, 25న వంటా-వార్పు కార్యక్రమాలు, ఏప్రిల్ 26న రీజియన్ కేంద్రాల్లో 'కార్మిక కవాత్'. 276 ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాల సమర్పణ, 28న మహిళా ఉద్యోగులతో బతుకమ్మ నిరసనలు, 29న డిపోల ముందు అర్ధనగ్న ప్రదర్శనలతో హోరెత్తించనున్నారు. "కార్మికులెవరూ క్షణికావేశంలో బలవన్మరణాలకు పాల్పడవద్దు. ఆత్మహత్యలు సమస్యకు పరిష్కారం కావు. ఐకమత్యంతో పోరాడి హక్కులు సాధించుకుందాం. అందరూ ధైర్యంగా ఉండాలి." అని జేఏసీ పిలుపునిచ్చింది.







# క్షతగాత్రుడిని పరామర్శించిన మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యేలు

**వరంగల్ ఏప్రిల్23(విజన్ ఆంధ్ర) :** నర్సంపేట డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ శ్రీ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నం చేసి ప్రస్తుతం వరంగల్లోని ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసి తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన లిగ్రేటర్ వరంగల్ తొలి మేయర్ ఒ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు శ్రీ నన్నపునేని నరేందర్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మాజీ మంత్రివర్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలతో కలిసి ఎంజీఎం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను కలిసి శంకర్ గౌడ్ గారి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా



ఉందని వైద్యులు తెలియజేయడంతో నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.

